# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 09 డిసెంబర్ 2024






## వైవియు, జరిగిన అక్రమాలపై సిఐడితో విచారణ జరపాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త




యోగి వేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో గత ప్రభుత్వంలో అక్రమంగా ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగాలు భర్తీ జరిగి కోట్లాది రూపాయలు విశ్వవిద్యాలయ అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత అయిదు సంవత్సరాల నుండి కాలంలో యోగివేమన, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీల్లో ప్రస్తుతం యోగివేమన విశ్వావిద్యాలయంలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్న ఈ.సి సురేంద్రనాథ్‌రెడ్డి కీలకంగా వుంటూ అప్పటి విసి సూర్యకాలవతి, చింతా సుధాకర్, రిజిస్ట్రార్‌లు విజయరాఘవ ప్రసాద్, వెంకటసుబ్బయ్యలతో కలిసి 300కి పైగా ఎలాంటి రోస్టర్ పాయింట్ లేకుండా ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగాలు నియమించారు. దీని ద్వారా కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నారు. ఇంకా రెండు యూనివర్సిటీల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంల నుండి వచ్చిన నిధులు, యోగి వేమన యూనివర్సిటీకి అనుబంధంగా వున్నా డిగ్రీ,పీజీ లా, బి. ఎడ్ కళాశాలలు, విద్యార్థులకు సంభందించన రకరకాల ఫీజులు కొట్లాది రూపాయలు ప్రతి సంవత్సరం వైవియకు వస్తున్నాయి. వాటికి లెక్కలు చెప్పరు. ఇష్టార్నాజ్యగా వాడుకున్నరన్నారుఈ కార్యక్రమంలో పిడియస్ యు కడప జిల్లా నాయకుడు ముబారక్ భాష, అన్నమయ్య జిల్లా పిడిఎస్ యు నాయకుడు సాయి కృష్ణ పాల్గొన్నారు.

## శిల్పారామంలో బాల బాలికలకు వస్త్రధారణ పోటీలు

కడప కార్పొరేషన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:



ఆదివారం సాయంత్రం ఆటవిడుపులో భాగంగా కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదిక మీద డ్రీం మీడియా సుజాత బృందం వారు 2 నుంచి 12 సంవత్సరాల వయస్సుగల బాల బాలికలకు వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కామెడీ స్క్రిప్ట్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పల్లె జానపదా శాస్త్రీయ నృత్యాలతో పాటుగా సినీ గీతాలకు నృత్యం ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమాలను ఇన్చార్జి పరిపాలన అధికారి శంకర్ రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ మధుసూదన్ బాబు పర్యవేక్షించారు.

# తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు

రాయచోటిలో హిందువులు ముస్లింలు కొట్టుకోలేదు... ఒక వర్గం వెళ్లిన తర్వాత, ఒక వర్గం పోలీసులతో అభ్యంతరం వ్యక్తం చేసింది.

రాయచోటిలో జరిగింది సున్నితమైన అంశం, కానీ తప్పుగా సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిని వదలిపెట్టం

జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్

రాయచోటి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ , జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 5 వ తేదీన రాయచోటి టౌన్‌లో సాయంత్రం ఏడు నుండి, ఎనిమిది గంటల సమయంలో దాదాపు 200 మందితో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం పూజ చేసుకుంటూ, ఠాణా సర్కిల్ వైపు రావడం తో మసీదు దగ్గర కొంతమంది స్లొగన్స్ ఇవ్వడంతో అభ్యంతరం తెలపడం జరిగింది, అప్పటికే అక్కడ బందోబస్తులో పోలీసులను నియమించడం జరిగింది, పెద్దలు ఆ ప్రాంతంలో లేక పోవడంతో ముఖ్యంగా కుర్రాళ్లు స్లోగన్‌లు చేయడం వలన, ఈ సున్నిత అంశం ఏర్పడింది, ఆ రోజు ఇరువర్గాల పెద్దలు రోడ్ల మీదకు వచ్చి ఎటువంటి అభ్యంతరాలు చెప్పలేదని, కొందరు ఆకతాయిల వల్ల అత్యుత్సాహంగా, మరి మీడియాలో రావాలనో, లేక అందరికీ తన గురించి తెలియాలనో, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారని ఎస్పీ అన్నారు, అలాంటి వారిని వదిలిపెట్టం అని ఆయన అన్నారు. తర్వాత గౌరవ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొనడం జరిగిందని, ఆ కమిటీలో ఇరు వర్గాల పెద్దలతో మాట్లాడడం జరిగింది తర్వాత ఒక అవగాహనకు రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో సున్నితమైన అంశాన్ని చాలామంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా కొందరు ఆకతాయిలు భక్తుల మీద దాడులు దాడి చేసినట్లు, అదేవిధంగా భక్తులు వెళ్తున్న బస్సును మొత్తం పగలగొట్టారని, తప్పుడు కథనాలు వ్యాప్తి చేశారు, ఇది హైవే రహదారి కాబట్టి ప్రతి ఏడాదీ అయ్యప్పస్వామి భక్తులు మినీ వ్యాన్‌లో వెళుతుండగా, మసీదు దగ్గర మినీ వ్యాన్ ఆగిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది, మసీదు దగ్గర ఉన్న వారు కొందరు వ్యాన్ కు దారి ఇస్తూ, మా పోలీసులకు కూడా ఎంతగానో సహకారం అందించారు, అయితే కొందరు ఆకతాయిలు బస్సు పై చేతులతో కొట్టడం వలన ఒక అద్దం మాత్రం పగిలింది, వారిని గుర్తిస్తున్నాం, అంతే గానీ రాయచోటిలో హిందువులు ముస్లిం లు కోటుకోలేదు, మా దగ్గర ఉన్న దృశ్యాలను పరీక్షించగా ఎప్పుడో జరిగిన సంఘటనలు కూడా కొన్ని కలిపేసి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేశారు, చేస్తున్నారు అలాంటి వారిని వదిలిపెట్టం, మీకు అందరికీ విజ్ఞప్తి, మొన్న జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నాం కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాలలో తప్పుడుగా సృష్టించి షేర్ చేస్తున్నారు, అలాంటి వారిని గుర్తించే పనిలో "పోలీసు సోషల్ మీడియాను" రంగం లోకి దింపాం.. అత్యాధునిక డ్రోన్ ల ద్వారా సమాచారం సేకరించాం, వీరిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ ఘటన పేరు చెప్పి, రాజకీయంగా గానీ, ఇతర ఏ కారణాల వల్ల గానీ, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కొంతమంది ఆకతాయిలు సోషల్ మీడియా వేదికలలో తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు, ఇప్పటికే ఇలాంటి వారిని గుర్తించడం జరిగింది వారి మీద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం, ఏ వర్గాన్ని గాని, ఏ మతాన్ని గాని, ఏ మనిషిని గాని కించపరిచినా చర్యలు తీసుకుంటామని, రాయచోటిలో అన్ని కులాల మధ్య మంచి స్నేహం ఉంది, ఇక్కడ అందరూ కలిసి మెలసి ఉంటారని, దేవుని కడప తొలి గడప అని , అక్కడికి ముస్లింలు వెళుతుంటారని, కడప నగరంలోని పెద్ద దర్గాకు హిందువులు వస్తుంటారని, తిరుమలకు ముస్లింలు వెళుతుంటారని, ప్రగాఢమైన నమ్మకాలతో ప్రజలు జీవిస్తున్నారని, అందరూ కలిసిమెలిసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, కొందరి ఆకతాయిల మాటలు నమ్మి మోసపోవద్దని, ఇలాంటి తప్పుడు సమాచారం ఇచ్చే వారి గురించి మీకు తెలిస్తే పోలీసు శాఖకు తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ. యం. వెంకటాద్రి, రాయచోటి డిఎస్పీ. యం,ఆర్, కృష్ణమోహన్ , పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత ప్రొద్దుటూరు రాక

ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రెవెన్యూ సదస్సులలో హాజరు ఎందుకునేడు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం ఉదయం 6 గంటలకు పెనుగొండ నుండి మంత్రి సవిత బయలుదేరి ఉదయం 9:30 కు దొరసానిపల్లిలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో హాజరవుతారన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి కమలాపురం నియోజకవర్గానికి చేరుకుంటారని రెండు గంటలకు హాజరై తిరిగి రాత్రి జమ్మలమడుగు రైల్వే స్టేషన్ చేరుకొని మంగళవారం ఉదయం గుంటూరు లోని మంత్రి నివాసానికి చేరుకుంటారని అధికారులు తెలిపారు.

## ఎంపీ పిఎ రాఘవ రెడ్డి

# 41 ఏ నోటీసులు జారీ

నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



పులివెందుల, డిసెంబరు 8, ప్రభాతవార్త :

సోషియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్‌ల కేసులో ఎంపీ పిఏ బండి రాఘవ రెడ్డి ఇంటికి పోలీస్‌లు వెళ్లి ఈనెల తొమ్మిదవ తేదిన విచారణకు కావాలి అని ఆదివారం సాయంత్రం 41 ఏ నోటీసులు అందించారు. దీనితో నేడు రాఘవ రెడ్డి డీఎస్పీ మురళి నాయక్ వద్ద విచారణకు హాజరు కానున్నారు.

### ఉదయం నుంచి కొనసాగిన హైడ్రామా..

ఉదయం నుంచి రాఘవ రెడ్డి వర్సెస్ పోలీస్‌లు అన్న రీతిలో హైడ్రామా కొనసాగింది. బండి రాఘవ రెడ్డి ఇంటిలో వున్నారు అన్న సమాచారంతో ఆదివారం ఉదయం పోలీస్ లు విచారణ కు హాజరు కావాలి అని కోరగా నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతాను అని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి పోలీస్ లతో అన్నారు. ఆదివారం ఎంపీ పిఏ రాఘవ రెడ్డి ఇంటికి వచ్చాడు అనీ సమాచారం రావడంతో పులివెందుల అర్బన్ ఎస్ఐ విష్ణు నారాయణ ఐడి పార్టీ పోలీస్ లతో కలిసి పట్టణంలోని రాఘవ రెడ్డి ఇంటికి వెళ్లి విచారణకు హాజరు కావాలని కోరగా 41ఏ నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతానని లేకుంటే రాను అని అన్నారు. వైఎస్ఆర్సీపీ విభాగపు న్యాయవాది ఓబుల రెడ్డితో కలిసి రాఘవ రెడ్డి పోలీస్ లతో మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఈ నెల 13 వ తేది వరకు పోలీస్ శాఖ అరెస్ట్ చేయకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది అని కావున విచారణకు హాజరు కావాలి అంటే నోటీసులు ఇస్తేనే హాజరు అవుతాను అని తెలిపారు. దీనితో పోలీస్‌లు చేసేదేమీ ఏమి లేక వెనుదిరిగి వెళ్లిపోయారు. విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపారు.

### అజ్ఞాతం వీడిన ఎంపీ పిఎ రాఘవరెడ్డి..

సామాజిక మాధ్యమాలలో అసభ్యకర పోస్టులకు సంబంధించి నవంబర్ 8వ తేదిన పులివెందుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవ్వగా కేసులో ముద్దాయి అయిన వర్రా రవీంద్ర రెడ్డినీ అరెస్ట్ చేయగా పోలీస్ విచారణలో వర్రా ఇచ్చిన వాంగ్మూలంలో ఎంపీ డైరెక్షన్ లో పిఎ రాఘవరెడ్డి సూచనలతో నే పోస్ట్ పెట్టేవాడిని అని చెప్పడంతో రాఘవ రెడ్డి పేరును కేసు నందు నమోదు చేయడం జరిగింది. పోలీసులు రాఘవరెడ్డిని అరెస్టు చేస్తారని ముందుగా సమాచారం అందటంతో గత నెల పదవ తేదీ నుంచి రాఘవ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. పోలీస్ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి జల్లెడ పట్టి వెతికినా పోలీస్‌లు అదుపులోకి తీసుకోలేక పోయారు. అయితే రాఘవ రెడ్డి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కడప కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించడంతో హై కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు ఈనెల 13వ తేదీ వరకు పోలీసులు రాఘవరెడ్డి పై ఏటువంటి చర్యలు తీసుకోకూడదు అని మద్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అజ్ఞాతంలో వున్న రాఘవ రెడ్డి మొదటి సారి ఆదివారం పులివెందులలో ని తన ఇంటికి వచ్చారు. దీంతో ఆదివారం రాఘవరెడ్డి పులివెందుల లోని తన నివాసానికి రావడం జరిగింది. ఇంటికి వచ్చిన రాఘవ రెడ్డి నీ కలిసేందుకు వైకాపా నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి కలిశారు.

మామిడి రైతులకు శుభవార్తనష్టం జరిగితే

# ఇక భీమా ఎకరాకు 42 వేల రూపాయల నష్ట పరిహారం

## దరఖాస్తుకు ఈనెల 15 చివరి గడువు

రాజంపేట అర్బన్, డిసెంబర్7 ప్రభాతవార్త



మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ప్రకృతి వైపరీత్యాలతో మామిడి పంట దెబ్బతిన్నప్పుడు ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది భరోసా ఇచ్చే ప్రకటన. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మామిడి రైతులకు నష్ట పరిహారం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోంది. మామిడి పంటకు నష్టం వాటిలితే నిబంధనల ప్రకారం భీమ వర్తించినట్లయితే 42 వేల రూపాయల నష్టపరిహారం వస్తుంది. అందుకు రైతులు ఎకరా పంట సాగు చేసి ఉంటే 2100 మాత్రమే ఏడాదికి చెల్లించాలి. ఐదు సంవత్సరాల వయసు పైబడి కలిగిన మామిడి తోటలకు మాత్రమే భీమా వర్తిస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రబీ సీజన్ నుంచి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. భీమా కోసం రైతులు రైతు భరోసా కేంద్రంలో మామిడి పంట సాగు చేసినట్లు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు , బ్యాంకు పాస్ పుస్తకము ,పట్టాదార్ పాస్ పుస్తకము ఇవ్వాలని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో లేదా బ్యాంకుల్లో కానీ పీఎం ఏఫ్ బి వై పోర్టల్ లో కానీ రైతులు భీమా కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులు నమోదు చేసుకునేందుకు ఈనెల 15 చివరి గడువు అని ఆమె తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని కోరారు .కాగా రాష్ట్రంలోనే ఉద్యానవన పంటల సాగులో అన్నమయ్య జిల్లా ప్రధానంగా ఉంది. ముఖ్యంగా మామిడి తోటల సాగులో రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందింది. రాష్ట్రంలో మామిడి సాగులో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉండగా రెండో స్థానంలో అన్నమయ్య జిల్లా 71,850 ఎకరాల్లో సాగు చేసి ఉన్నారు. కడప జిల్లాలో కేవలం 9642 ఎకరాలు మాత్రమే మామిడి తోటలు సాగయున్నాయి.

# హైందవ శంఖారావం సభకు తరలిరండి

సంబేపల్లి :డిసెంబర్ 8 ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5 వ తేదీన విజయవాడలో జరిగే శంఖారావం సభకు రాష్ట్ర వ్యాప్తంగా నలు మూలల నుంచి తరలిరావాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలియజేశారు. ఆదివారం మండల పరిధిలోని దద్యాల, గురిగింజ కుంట, గున్నికుంట్ల గ్రామ ప్రజలతో, నారాయణ రెడ్డి పల్లి మంచాలమ్మ గుడి వద్ద గ్రామ ప్రజలతో విశ్వహిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనకంటి రెడ్డప్ప హాజరై తిరుపతి వివాహ భౌతిక ప్రముఖ హైందవ శంఖారావం గురించి ఈ సభలో హిందువుల ఐక్యత గురించి తెలియజేశారు. విదేశీ వి ధర్మ దురాక్రమణలు మరియు పాలకులు హిందూ దేవాలయాలపై దాడులు దోపిడీలు చేశారు ఆలయాలను కబ్జా చేసి నిరంతరం లూటీ చేశారని నేడు గొప్ప రాజకీయ పార్టీలు సెక్యులర్ ముసుగులో హిందూ సాంప్రదాయాలను నాశనం చేయాలని సంకల్పం చేసుకొని దేవాలయాలను తమ గుప్పట్లో పెట్టుకొని ఆలయ వ్యవస్థను ఒక పథకం ప్రకారం నాశనం చేస్తున్నాయని అన్నారు. దేశ స్వాతంత్రం పొంది ఇప్పటికి 77 సంవత్సరాలు పూర్తి అయిన హిందువులకు తమ దేవాలయా లను తాము నిర్వహించుకునే స్వాతంత్రం నేటికీ రాలేదన్నారు హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు ఈ విశ్వహిందూ పరిషత్ కార్యక్రమానికి మూడు గ్రామ పంచాయతీ ప్రజలుహిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతిని బతికించుకుందాం

తంబళ్లపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:



భారతదేశం పుణ్యభూమి ఇందులో హిందువులు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లె రామాలయంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో హైందవ శంఖారావం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హైందవ జాతి సంరక్షణతో పాటు మన పురాతన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం, పురాతన కళలు, సాహిత్యం మరుగున పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి మాలదారులపై దాడి చేయడం హేయమైన చర్య అని భవిష్యత్తులో హిందూ సనాతన ధర్మంపై దాడిగా అభివర్ణించారు. రామాయణం, గీత పారాయణం, ప్రవచనాలు, హిందూ సనాతన ధర్మం, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ ప్రచార పరిషత్ సభ్యులు, హిందువులు పాల్గొన్నారు.

# అమ్మో కంపు... కంపు... తొలిగేదెప్పుడో...

డ్రైనేజీపై పగిలిన బండలు... వీధుల్లో పారుతున్న మురుగు నీరు.

బాధల్లో ప్రజలు. పట్టించుకోని అధికారులు

రాజంపేట, డిశంబర్,8 ప్రభాతవార్త

అమ్మో కంపు..కంపు. ఇది తొలగేదెప్పుడో అంటూ రాజంపేట పట్టణ మున్సిపాలిటీ ప్రజలు గత , మూడు రోజులుగా బాధలు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదు. పట్టణం లోని డ్రైనేజీ నీరు ప్రవహించేందుకు ఉన్న కాలువలపై వేసిన బండలు పగిలి పోయి మురుగు నీరంతా పారుతూ వీదులను మురుగు కుంటలుగా తలపిస్తూ ప్రజలను దుర్వాసనతో ముప్పు తిప్పలు పెడుతున్నాయి. ఇది ఎక్కడో కాదు రాజంపేట మున్సిపాలిటీ పట్టణ నడిబొడ్డు లోని మార్కెట్ కు సమీపాన కడప రేణిగుంట హైవే రహదారిపై ఈడిగపాలెం వద్ద దర్శనమిస్తున్నాయి. రాజంపేట మునిసిపాలిటీ పట్టణం మురికికి మారుపేరుగా నీ లిచింది. దీంతో మురుగు కాల్వలోని మురుగు నీరు రోడ్డు పై కి వచ్చి వీధుల్లో ప్రవహిస్తూ మురుగు నీటి కుంటలను తలపిస్తున్నాయి. వీటినుంచి వచ్చే దుర్గం ధపు వాసనతో ప్రజలు చీ కొట్టుకొంటూ ఉక్కిబిక్కిరై పోతున్నారు. వీటి పట్లచర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ అదికారులు పట్టీ పట్టనట్లు వ్యవరిస్తున్నారు. దుర్గంధపు వాసన వెధ జల్లే మురుగు కాల్వల లోని నీరు వీదులోనూ రోడ్ల పైన ప్రవహిస్తూ మురుగు కుంటలను తలపిస్తున్నాయి. ఈ రోడ్డు పై నిత్యం ఎడతెరిపి లేకుండా జనం తిరుగు తుంటారు. గత మూడు రోజులునుంచి వీధుల్లో దుర్వాసన వస్తు మురుగు నీరు రోడ్డు పై పారుతుంటే అదే మురుగులో ప్రజలు వెళ్లేందుకు వేరే మార్గం లేక అందులోనే తిరుగుతుంటే అదే దారిన అన్ని శాఖల అధికారులు ఎప్పుడు తిరుగుతూ వీధులు రహదారులు పై పారుతున్న మురుగు నీటి తో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ వెళుతున్నారే తప్ప వాటిని గురించి ప్రశ్నించే ధైర్యం లేదు. దీంతో మమ్ము ల్నిఅడిగే వారే లేకుండ పోయారు. అనే ధీమాతో తీరిక దొరికితే అప్పుడు మనం మురుగు నీరు తొలగిస్తాం. లేదంటే ఉండీలే చూస్తమనే ధోరణిలో సంబంధిత సమస్యల పట్ల స్పందించి చర్యలు తీసుకోవాలసిన మున్సిపల్ అధకారులు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు పారుతున్న మురుగు నీరు ఇందు కు మూలంగా చెప్ప వచ్చు .వీరి నిర్లక్ష్యం తో ఆ ప్రాంతం ప్రజలు వారు దయచూపితొలగించే వరకు మురుగు నీ టిలోని తిరగాల్సిందే ఈ బాధలు అనుభవించాల్సిందే అన్నట్లు. ప్రజల పరిస్థితి అయిపోయింది.



# 195 క్వింటాళ్లు రేషన్ బియ్యం పట్టివేత





**సంబేపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎస్. సోమవరం గ్రామ సమీపంలో అక్రమంగా నిల్వ వుంచిన దాదాపు 195 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాల మేరకు సంబేపల్లె మండల పరిధిలోని ఎస్.సోమవరం గ్రామం దేవళంపేట సమీపంలోని వేరు వేరు ప్రాంతాలలోని మామిడితోటలలోని రేకుల షెడ్లలో అక్రమం బియ్యం భస్త్రాలు నిల్వ ఉంచారని ఆదేశించడం జరిగిందన్నారు. అప్రమత్తమైన అన్నమయ్య జిల్లా పౌరసరఫరాశాఖ అధికారి రఘురామ్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ అక్రమంగా నిల్వ వుంచిన బియ్యం బస్తాల సీజ్ చేశారు. అక్కడ ఆరాతీసి కలకడ మండలానికి చెందిన బాలాజి, మరో వ్యక్తి పై కేసు నమోదు చేసి 169 బియ్యం భస్త్రాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. సంఘటనా స్థలాన్ని జాయింట్ కలెక్టర్ అదర్ రాజేంద్రన్ పరిశీలించారు.

## అనంతపురం గంగమ్మ తల్లికి బోనాలు సమర్పణ

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబర్ 08 ప్రభాతవార్త**

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు ఆదివార ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగమ్మ దేవాలయం కు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు, కళ్ళు, కోరలు సమర్పించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఆలయ అర్చకులు చెల్లి వంశీయులు చెల్లు గంగయ్య చంద్రబాబు డాక్టర్ చంద్రశేఖర్ రాజేష్ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



## పూర్వ విద్యార్థుల సమావేశం



**పులివెందుల రూరల్, డిసెంబరు 8, ప్రభాతవార్త :**

పార్నపల్లెరోడ్డులో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం ఉదయం గెట్ టుగెదర్ ఫంక్షన్ నిర్వహించారు. 1981 పదవ తరగతి, 1983 ఇంటర్మీడియట్ విద్యార్థుల బ్యాచ్ పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివిన పూర్వ విద్యార్థులు కలిసి పులివెందుల ఫ్రెండ్స్ పేరుతో ఒక గ్రూప్‌గా సమావేశం విజయవంతం చేసారు. ఈ ఫంక్షన్ లో బ్రాహ్మణ పల్లి వాసి కొప్పల ప్రభాకర్ రెడ్డి కి (హోస్పేట్) గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు ఘనంగా సన్మానించారు. అదే విధంగా శ్రీ యాగంటి మల్లేశ్వర రెడ్డికి ఏయస్పీ గా ప్రమోషన్ రావడం, జేయన్ టీయూ మెకానికల్ బ్రాంచ్ హెడ్ ప్రొఫెసర్ వెన్నపూస వేణుగోపాల రెడ్డికి బెస్ట్ ఇంజనీర్ అవార్డ్ వచ్చినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి శ్రీ సరస్వతి విద్యా మందిరంలో కొన్ని నిర్మాణ పనులకు లక్ష రూపాయలుపైగా జమ చేసి స్కూల్ కమిటీకి అందించారు.

## నాయకుల నివాళులు

**వేంపల్లి, డిసెంబరు 8, ప్రభాతవార్త :**



వేంపల్లికి చెందిన ఏమి రెడ్డి కృష్ణారెడ్డి నాన్న మల్లారెడ్డి మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి, టిడిపి మండల నాయకుడు జీవి రమణలు సందర్శించి నివాళులర్పించారు. వీరితో పాటు ఇడుపులపాయ యూనిట్ ఇంచార్జ్ పోతిరెడ్డి శివ, కోనేటి మహేష్,ప్రకాష్, రాజా, విరన్నగట్టుపల్లి భాను, టిడిపి నాయకులు మల్లారెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

## ఎన్నికల్లో బూతు లెవల్ కమిటీలే కీలకం

**వీరబల్లి, డిసెంబర్08, ప్రభాత వార్త :**



ఎన్నికల్లో గ్రామస్థాయిలోని బూత్ లెవల్ కమిటీలే కీలకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. వీరబల్లిలోని ఈడిగపల్లెకు ఆయన బూతు లెవల్ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ బూతు లెవల్ కమిటీ మండల అధ్యక్షుడు వీరబల్లి నరేంద్ర గౌడ్ అధ్యక్షతన నియమించడం జరిగింది. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎస్ లక్ష్మీకర్ రెడ్డి, వి తిమ్మయ్య, సీ నరసింహులు, ఎన్ మహేష్, పి లోకనాథం, జి నాగ ప్రసాద్‌లను బూత్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో బూత్ కమిటీలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అభివృద్ధి సాధ్యమయ్యేది ప్రధానమంత్రి మోడీ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. మహారాష్ట్రలో ఘనవిజయం సాధించి విజయ కేతనం ఎగురవేశారు అన్నారు. ఈడిగపల్లె యువకులు పలువురు తమకు క్రికెట్ కిట్లు కావాలని కోరారు. వారి కోరిక మేరకు తప్పక అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు వారి దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం ఎందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు వి నరేంద్ర గౌడ్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# తనయుని విజయం వెనుక తల్లి !





**క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లనూ ఆడగల క్రికెటర్! ప్రపంచంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. యార్కర్, బౌన్సర్, ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్.. అంటూ ఈ భారత ఫాస్ట్ బౌలర్ తన అమ్ములపొదిలోని ఆస్త్రాలతో.. ప్రత్యర్థికి చెమటలు పట్టించేస్తాడు. తాజాగా తన సూపర్ బౌలింగ్‌తో టీ20 2024 ప్రపంచకప్ పోటీల్లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు.. జస్‌ప్రీత్ బుమ్రా. అయితే, క్రికెటర్‌గా అతను రాణించడం వెనక.. తల్లి దల్జీత్‌కౌర్ పాత్ర ఎంతో!**

పిల్లలు పసివాళ్లుగా ఉన్నప్పుడే భర్త జస్వీర్ సింగ్‌ని కోల్పోయారు దల్జీత్ కౌర్. అహ్మదాబాద్‌లో స్థిరపడిన పంజాబీ సిక్కు కుటుంబం వారిది. భర్తను పోగొట్టుకుని పుట్టెడు బాధలో ఉన్న కోడలిని చేరదీయాల్సిన బుమ్రా తాత సంతోక్ సింగ్ ఊరొదిలి వెళ్లిపోయాడు. దాంతో వారి జీవితం తలకిందులైంది. దల్జీత్ ఆ షాక్ నుంచి చాన్నాళ్లు కోలుకోలేకపోయారు. ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలకు మూడుపూటలా భోజనమూ పెట్టలేని పరిస్థితి. అది గమనించిన దల్జీత్ స్నేహితురాలు దీపల్ నెలరోజులపాటు.. బుమ్రా, వాళ్లక్క జుహికా సంరక్షణ బాధ్యతని తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అప్పటివరకూ గృహిణిగా ఉన్న దల్జీత్ గడపదాటి బయటకు రాక తప్పలేదు. కుటుంబ పోషణ కోసం టీచర్‌గా మారారు. కొన్నేళ్లలోనే ప్రిన్సిపల్ హోదానీ అందుకున్నారు. దీంతోపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ.. రోజుకు 16 నుంచి 19 గంటలు కష్టపడేవారు. పిల్లలకి ఏ లోటూ రాకుండా చేసుకుంటూ వాళ్లకి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించారు.

**ఆ శబ్దం విసుగు తెప్పించడంతో...** తల్లి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న స్కూల్లోనే బుమ్రా ప్రాథమిక విద్య సాగింది. జస్‌ప్రీత్‌కి చదువు మీద పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. క్రికెటర్ కావాలని కలలు కనేవాడు. దల్జీత్ కూడా కొడుకు ఇంజినీరో, డాక్టరో అవ్వాలని ఒత్తిడి తేలేదు. నీ మనసు మాట విను.. కానీ, ఆంగ్ల భాషపై పట్టు సాధించమని మాత్రం చెప్పారట. రెండుమూడు భాషల్లో నైపుణ్యం ఉంటే ఏ వృత్తిలోనైనా ఎదగొచ్చనేది ఆమె నమ్మకం. టివిలో ఫాస్ట్ బౌలింగ్ చూసి రబ్బరు బంతిని గోడకు కొట్టి బౌలింగ్ సాధన చేసేవాడు బుమ్రా. అయితే,రోజూ ఆ శబ్దం దల్జీత్‌కి విసుగు తెప్పించేదట. దాంతో ఓ రోజు తక్కువ సౌండ్ వచ్చేలా ఆడుకోగలిగితేనే ఇంట్లో ఆడమని బుమ్రాకు చెప్పారట. అలా అమ్మ కోపానికి గురవ్వకుండా ఉండేందుకు కనిపెట్టిన టెక్నిక్కే.. అతడి కెరియర్‌ని మలుపు తిప్పింది. బంతిని ఫ్లోరింగ్, గోడ కలిసే చోట వేసి శబ్దాన్ని నియంత్రిస్తూ నేర్చుకున్న తొలిపాఠంతోనే షార్ప్‌గా యార్కర్లు వేయగలుగుతున్నానంటాడు బుమ్రా.

**అప్పుడు ఎంతగానో బతిమాలాడు...** మొదట్లో క్రికెట్‌లో రాణించగలడో లేడో అని భయపడ్డ. గుజరాత్ అండ్ 16లో ప్రతిభ చూపించినా.. అండర్ 19కి ఎంపిక కాకపోవడం బాధ కలిగించింది. దాంతో ఇక క్రికెట్ వదిలేయమన్నా. తిరిగి చదువుపై దృష్టిపెట్టి ఉద్యోగం సంపాదించమని కోరా. నా మాట కాదనలేకపోయాడు. కొన్నాళ్లు అలానే చేశాడు. కానీ, వాడి మనసు మాత్రం క్రికెట్‌మీదే ఉండేది. అందుకే, తిరిగి నన్ను ఒప్పించాలని పదే పదే ప్రయత్నించేవాడు. నేనూ ఇక వాడి ఆసక్తి చూసి సరేనన్నా. అది మొదలు వాడి దశ తిరిగింది. ముంబై ఇండియన్స్ ఐపిఎల్ జట్టులో సభ్యుడిగా తరవాత మరెన్నో దేశీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో ఫాస్ట్ బౌలర్‌గా తన ప్రతిభ చూపించాడు. అయితే, నన్నో విషయం ఇప్పటికీ బాధపెడుతుంది. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆరంభంలో బూమ్రాకు ఓ నాణ్యమైన క్రికెట్ కిట్‌ని కూడా కొనలేకపోయా. నన్ను అర్థం చేసుకుని ఉన్న ఒక జత షూ, టీషర్టులనే ఉతుక్కుని ప్రాక్టీస్ చేసేవాడు. చిన్నప్పటి నుంచీ నా కొడుకు సిగ్గరి. ఏ విషయమైనా నాతో చెప్పనిదే, నా అనుమతి లేనిదే ముందుకెళ్లేవాడు కాదు అంటే తన బిడ్డ గురించి చెప్పి మురిసిపోతారు దల్జీత్. తాజాగా బుమ్రా ఐసిసి టి 20 ప్రపంచకప్ పోటీల్లో ఆటను మలుపు తిప్పడమే కాదు.. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్నాడు. అమ్మ లేకపోతే క్రికెటర్‌గా నాకు కెరియర్ లేదంటాడు బుమ్రా. ' క్లిష్ట సమయాల్లో స్థితప్రజ్ఞత, సమయ పాలన పాటించడం ఎలానో తల్లి నుంచే నేర్చుకున్నానీ, అమ్మే తన స్ఫూర్తి అని అంటారు. 'నేనీ స్థితిలో ఉండటానికి నా తల్లి చేసిన త్యాగాలెన్నో. తనకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. జీవితాంతం ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవడం తప్ప..! మ్యాచ్‌కి ముందు వీలైతే అమ్మను కలుసుకోవడం, లేదంటే ఫోన్లో మాట్లాడడం. సెంటిమెంట్ అని చెబుతాడు ఈ టీమిండియా పేసర్. 2021లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ సంజనా గణేశన్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ జంటకు ఒక అబ్బాయి.

# ఉద్యోగం మారాల్సిందేనా?



**నచ్చిని చోట, ఉన్నతి లేని చోట పనిచేయడం కంటే ప్రత్యామ్నాయం వెతుక్కొని కెరీర్‌లో అభివృద్ధిని సాధించడం ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా మంచిదంటున్నారు. మరి, ఇంతకీ పని వాతావరణాన్ని నెగటివ్‌గా ప్రభావితం చేసే కొన్ని అంశాలేంటో తెలుసుకుందాం..**

**మిమ్మల్ని దూరం పెడుతున్నారా? ....** ఒక బృందం ప్రాజెక్ట్ మీద పని చేస్తోందంటే దానికి సంబంధించిన ప్రతి విషయం, ప్రతి అప్‌డేట్ ఆ గ్రూప్‌లో ఉన్న అందరికీ తెలిస్తేనే కలిసికట్టుగా ముందుకెళ్లగలం.. అనుకున్న సమయానికి చక్కటి అవుట్‌పుట్‌ని కంపెనీకి సమర్పించవచ్చు. అయితే బాగా పనిచేసే వాళ్లపై ఇతర కొలీగ్స్‌కి ఉండే అసూయ, సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ లోపం, గ్రూపిజం.. వంటి అంశాలు పని వాతావరణాన్ని దెబ్బతీస్తుంటాయి. ఇలాంటి చోట మీరు పని చేస్తున్నా, చక్కటి నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నా మిమ్మల్ని వేరు చేసి చూడడం, పనికి సంబంధించి మీకు ఎలాంటి అప్‌డేట్ చెప్పకపోవడం..వంటి అంశాలు మీ వ్యక్తిగత పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది క్రమంగా మీ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అంటే అంతిమంగా మీ కెరీర్ ఉన్నతికి గండి పడ్డటే! కాబట్టి ఇలాంటి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు మీ వెనక జరిగే గ్రూపిజం, ఆఫీస్ రాజకీయాల గురించి మీ తీరు గురించి ముందుగా పై అధికారులకు తెలియజెప్పే ప్రయత్నం చేయండి. అయిన లాభం లేదనుకుంటే అందులోనే వేరే విభాగానికి మారడం లేదంటే వేరే ఉద్యోగం వెతుకోనకవడం వల్ల కెరీర్ ముందుకెళ్లచ్చు.

**ఎంత చేసినా బూడిదలో పోసిన పన్నీరే!.........** వచ్చిన ఉద్యోగం వచ్చింది. ఇక నా పనితనమేంటో చూపిస్తా.. అంటూఎంతో ఉత్సాహంగా తాము కోరుకున్న జాబ్‌లో జాయినవుతుంటారు చాలామంది. అయితే అక్కడికెళ్లి కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేస్తే గానీ తెలియదు ఆ కంపెనీ పని వాతావరణం గురించి! ఈ క్రమంలో ఎంత పని చేసినా సరైన ప్రోత్సాహకాలు లేకపోవడం, కొన్ని కంపెనీల్లోనైతే పనిచేసే వారికంటే చేయని వారికే అధిక ప్రాధాన్యమిస్తూ వారికే పై అధికారుల నుంచి ప్రోత్సాహం లభించడం..వంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇలాంటి వాతావరణం ప్రత్యక్షంగా మనం చేసే పనిపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంటుంది. 'ఛ..ఛ.. ఎంత పని చేసినా బూడిదలో పోసిన పన్నీరే! అన్న భావన కలిగేలా చేస్తుంది. నిజానికి ఆ ఫీలింగ్ వచ్చిందంటే అలాంటి చోట పని చేయలేమని అర్థం. అందుకే అక్కడే రోజులు గడిపేయడం కాకుండా సత్వరమే వేరే ఉద్యోగంలోకి మారిపోవమే మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆ సమయాన్ని వేరే కంపెనీలో కరీర్‌లో ఉన్నతి సాధించడానికి వినియోగించుకోవచ్చు.

**పనిభారమంతా మీదేనా ?...** చేసే ఉద్యోగమేదైనా సరే.. మనకు అప్పగించిన పనికే పరిమితం కాకుండా.. ఫలానా పనిని నేను చేయగలను అన్న ఆత్మవిశ్వాసంతో, యాక్టివ్‌గా ఆ పనిని స్వీకరించాలి. ఈ క్రమంలో మీలోని సృజనాత్మకతను చాటుకుంటే మరి మంచిది అయితే ఈ చురుకుదనం ఒక్కోసారి మన తలపై భారంగా మారే అవకాశాలూ లేకపోలేదు. ఎలాగూ ఈ అమ్మాయి యాక్టివ్‌గా పనిచేస్తుంది కదా అని కొంతమంది అధికారులు సహోద్యోగుల పనిని కూడా వారి నెత్తినేస్తుంటారు. దీనివల్ల మోయలేని భారం మీపై పడడంతో పాటు అంతిమంగా ఇది మీపై ఒత్తిడిని తీసుకొస్తుంది. తద్వారా మీరు చేసే పనిలో నాణ్యత లోపిస్తుంది. అందుకే ఇలా పని విషయంలో మీ తలకు మించిన భారం అనిపిస్తే 'నో' చెప్పడానికి ఎనకాడకూడదని చెబుతున్నారు నిపుణులు. కొలీగ్ రానప్పుడు అత్యవసరంగా చేయాల్సిన పనో, ఏవైనా అరుదైన సందర్భాల్లో అదనపు పనిని తీసుకోవడంలో తప్పులేదు. అంతేకానీ.. అదే నిత్యకృత్యం అయితే నిర్మొహమాటంగా నేనే చేయనని చెప్పడం..ఎంత చెప్పినా వినకుండా మీపై ఒత్తిడి తెస్తే మాత్రం ఆ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. సహోద్యోగులపై చేసే చెడు ప్రచారాలు, పనిచేసే చోట లైంగిక వేధింపులు సెలవు తీసుకున్నా పనిచేయాల్సి రావడం, పై అధికారుల ప్రోత్సాహం కరువవడం.. వంటివి కూడా అటు పని వాతావరణాన్ని, ఇటు ఉద్యోగుల కెరీర్ ఉన్నతిని దెబ్బతీస్తాయి. అందుకే ఇలాంటి విషపూరిత వాతావరణానికి టాటా చెప్పి.. కొంచెం లేటైనా సరే సౌకర్యవంతంగా, అభివృద్ధి ఉన్న చోటికి రెక్కలు కట్టుకొని వాలిపోవడమే అన్ని విధాలా శ్రేయస్కరమని చెబుతున్నారు నిపుణులు.

## కురబల అభ్యున్నతికి డైరెక్టర్లు కృషి చేయాలి

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కురబల అభ్యున్నతికి డైరెక్టర్ కృషి చేయాలని కురబ సంఘం సామాజిక సేవా సొసైటి మదనపల్లె డివిజన్ కమిటి పిలుపునిచ్చారు. ఏపి కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఉమ్మడి చితూతరుజిల్లా నుంచి వల్లిగట్ల వెంకటరమణ, రాజగోపాల్, ఉయ్యాల రమణ, సుబ్రమణ్యం గౌడలు ఎంపిక కావడం జరిగిందని తెఇపారు. నూతన డైరెక్టర్లను ఆదివారం కురబసంఘం సామాజిక సేవా సొసైటి, మదనపల్లె డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో కురబ కార్పోరేషన్‌లో నలుగురికి డైరెక్టర్లకు చోటు కల్పించడం జరిగిందన్నారు. కురబలకు రాజకీయంగా ప్రాధాన్యత, నూతన డైరెక్టర్లు కురబల సంక్షేమానికి కృషి చేయాలని కార్పోరేషన్‌చే అర్హులైన కురబలకు విరివిగా రుణాు అందేలా చూడాలని వక్తుు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్‌కె.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మర్రిపాటి రమేష్, కోశాధికారి బి.రెడ్డప్ప, వలిగట్ల రెడ్డప్ప, జబ్బల శ్రీనివాసులు, దండు రామాంజులు, గుడే శ్రీనివాసులు, మేజారి సదాశివ, నూతన కార్పోరేషన్ డైరెక్టర్లు,అధిక సంఖ్యలో కురబ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పీలేరు డిసెంబర్ 08 ప్రభాతవార్త:**

పీలేరు రూరల్ పరిధిలోని వేపులుబైలు సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పీలేరు ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమీర్ భాష ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేపులుబైలు సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు ఉన్న కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని వేపులుబైలు, దొడ్డిపల్లి, బోదుమల్లువారి పల్లి పంచాయతీలకు సోమవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలియజేశారు. కావున ప్రజలు ఈ అంతరాయాన్ని గుర్తించి తమతో సహకరించాలని కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం.

**చిట్వేలి,డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు అనగా సోమవారం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ చంద్ర అధ్యక్షతన ఎంపీడీవో సభా భవనంలో నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మోహన్ తెలియపరిచారు. ఆదివారం తాను మాట్లాడుతూ జడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పూర్తి సమాచారంతో తప్పక హాజరు కావాలని ఎంపీడీవో మోహన్ కోరారు.

# జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.

**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పాడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

## ఈనెల 13న జరిగే
# జాబ్ మేళాలో పాల్గొనండి

**తంబళ్లపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత 13న తంబళ్లపల్లె శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో జరిగే జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నాగార్జున కోరారు. ఈనెల 13న ఐటీఐలో ఆంధ్ర రాష్ట్ర ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు , సీడప్‌తో పాటు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో ఆల్ డిక్సన్, టాటా క్యాపిటల్, నవభారత్ ఫర్టిలైజర్స్, అమర్ రాజా (గ్రూప్స్), ఏయూ ఫైనాన్షియల్ బ్యాంక్ సంస్థలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు.

**పాస్‌పోర్టు పోయినది**

షేక్ అమీర్ తండ్రి షేక్ సలీం ఇంటి నెంబర్, 3/221 తోట పాలెం, నాగిరెడ్డిపల్లి, నందలూరు మం,అన్నమయ్య జిల్లా, ఏ.పీ., నందలూరు బస్టాండ్ నుండి మా ఇంటికి పోతుండగా నా పాస్పోర్ట్ పోయినది నెం: JO248021 దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

# వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం పోరాటాలకై కదులుదాం

కడప ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త




వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం, రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటాలు చేయాలని అఖిలపక్ష కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం కడప నగరంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం జరిగిన సదస్సులో కన్వీనర్ బి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక వాసు నాయకులు సుధాకర్ రెడ్డి, పూలపెద్దిరెడ్డి, మాగుంట గోపాల్‌రెడ్డి, కుమాంరెడ్డి, మాలకొండయ్యలు మాట్లాడుతూ విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమకై ఏ ఒక్క పార్టీ కూడా చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఇప్పటికే ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో భూమి పూజ జరిగింది కానీ నిర్మాణ పనులు మాత్రం జరగకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలు అనాదిగా అన్ని రంగాలలో న్యాయనికి గురి అవుతున్నాయని నేటికీ అత్యధిక జనాభాకు జీవనాధారమైన వ్యవసాయానికి సాగునీరు త్రాగునీరు అందుబాటులో లేని కారణంగా ఈ ప్రాంతాల ప్రజలు జీవన ఉపాధి కొరకు బెంగుళూరు, ముంబై, చెన్నై, హైదరాబాదు, బెజవాడ లాంటి ప్రాంతాలు కాకుండా గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఉందని వారు వాపోయారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన అందరిని గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ, శ్రీశైలం కుడి కాలువ సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకం మరియు తెలుగు గంగ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా మొండి చేయి చూపించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానాల గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారని, అనుసంధానం వల్ల వందల టీఎంసీల నీరు సముద్రపాలవుతున్నాయని, కృష్ణానది నీలు సముద్రపాలు కాకుండా ఉండేందుకు, గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ తెలుగు గంగ మరియు శ్రీశైలం కుడికాలువ సాగునీటి ప్రాజెక్టులను తొందరగా పూర్తి చేసి రాయలసీమ మరియు నెల్లూరు ప్రకాశం జిల్లాల రైతులకు నీటినందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాసులు, రమణయ్య, అశోక్,గోపాల్ రెడ్డి సిఆర్‌వి ప్రసాద్, సగిలి గుర్రప్ప, సుబ్బరాయుడు, జయవర్ధన్, శంకర్, పెద్దారెడ్డి, అంజి, దస్తగిరి, సగిలి రాజేంద్ర ప్రసాద్ లెనిన్ ప్రసాద్, శివారెడ్డి,గోపాల్, ఓబులేష్ యాదవ్, దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి మూగ సంక్షేమానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న దృశ్యం

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

చెవిటి మూగ వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తానంటే ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం మదనపల్లె డివిజన్ చెవిటి, మూగ సంఘం నాయకులు ఎమ్మెల్యేను నివాసం వద్ద కలిశారు. ఈనెల 15న టిటిడి కళ్యాణ మండపంలో సమ్మేళన కార్యక్రమానికి రావాల్సిందిగా వారు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెవిటి, మూగ సంఘం సమ్మేళన కార్యక్రమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సమ్మేళన కార్యక్రమం రోజు సుమారు 300మందికి భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా అర్హులైన వారందరికి ప్రభుత్వం తరపన వచ్చే సంక్షేమ పథకాలు మంజూరుకు కూడా కృషి చేస్తానన్నారు. సమ్మేళన కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. అనంతరం పట్టణంలో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెవిటి మూగ సంఘం నాయకులు వెంకటరాజు, మస్తాన్‌వల్లి, సునిత, అబ్దుల్‌ఖాన్, మమత, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

అర్హులకే పక్కా ఇళ్లు..గృహనిర్మాణ జిల్లా అధికారి సాంబ శివయ్య

రాయచోటి డిసెంబర్ 8 ప్రభాతవార్త



పక్కాగృహాలకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఇందులో అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి సాంబశివయ్య అన్నారు. ఇప్పటికే ప్రభుత్వాదేశాలు వచ్చాయన్నారు. దరఖాస్తుదారులు తమ తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుతో తమ గ్రామ సచివాలయంలోగాని, మండలాల్లోనీ హౌసింగ్ ఏఈల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా లబ్ధిదారునికి పక్కాపట్టా ఉన్న, రిజిస్టర్ ఆస్తి ఉన్న తమ రికార్డులు చూపినట్లు ఐతే వారికి కూడా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రస్తుత ఇళ్లకు సంబంధించి నేటికీ బేస్ మెంట్ తీయని వారు డిసెంబర్ నెలాఖరులోగా బేస్‌మెంట్లు వేయకపోతే వారి ఇల్లు రద్దు చేయమని ప్రభుత్వం నుండి ఆదేశాలు రానున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గతంలో ఇల్లు మంజూరైన వారు బేస్మెంట్లు వేసుకొని, అర్హులై నవారు నూతన ఇళ్లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బిజెపిని బలోపేతం చేస్తాం

ఒంటిమిట్ట డిసెంబర్ 8 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లో బారతీయ జనతాపార్టీని బలోపేతం చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. ఆదివారం ఒంటిమిట్టలో పార్టీ సంస్థగత ఎన్నికలు నిర్వహించారు. చెర్లోపల్లి బూత్ నెంబర్ 58 ఆద్యక్షుడుగా యస్‌వి ప్రతాపరెడ్డిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసే దిశలోనే సభ్యత్వం క్రియాశీలకం కానున్నయన్నారు. ప్రతి పోలింగ్ బూత్ కమిటినిఎన్నకోవడం జరుగుతుందాన్నరు. రాష్ట్రంలో ఇప్పటికే పాతిక లక్షల సభ్యత్వలు పూర్తి చేసుకున్నదని తెలిపారు ఈ నెల చివరికల్లా మండల కమిటిలు, జనవరినెలలో జిల్లా కమిటిలు తరువాత రాష్ట్ర కమిటిలు ఎన్నుకోబడతాయని తెలిపారు. ఆందులో బాగంగా అన్ని పోలంగ్ బూత్ కమిటిలు ఎన్నక నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఆద్యక్షుడు బాలరాజు శివరాజు, మండల మాజీ ఆద్యక్షుడు పాటూరి గంగిరెడ్డి, నాయకులు పాపయ్య, గురూజీవర్మ, ఎల్లయ్య, బుజ్జినరసింహులు, వెంకటరామరాజు, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

కె.వి పల్లి, డిసెంబర్ 08 ప్రభాతవార్త:



మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్ నందు ఆదివారం షఫీ అల్లా తన కుటుంబ సభ్యులతో వచ్చి నీటిలో ఈత ఆడుతుండగా మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. వివరాలు పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ తురకపేటకు చెందిన షఫీ అల్లా (44) ఆదివారం తన కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో కొద్దిసేపు గడుపుదామని కె.వి పల్లి మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. అయితే విధి వక్రీంచింది షఫీ అల్లా నీటిలో ఈత ఆడుతున్న సమయంలో నీటిలో ఊపిరాడక మునిగిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి ఒడ్డుకు తీసుకువచ్చి అతను మింగిన నీళ్లను తీసే ప్రయత్నం చేశారు వారి వల్ల కాక పోవడంతో స్థానికుల సహాయంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ మేరకు కేవీపల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు షఫి అల్లా పులిచెర్ల మండలంలో రెడ్డివారిపల్లి వాటర్‌షెడ్ చైర్మన్‌గా ఇటీవల నియమితులయ్యారు.

## మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లుంది టిడిపి కూటమి ప్రభుత్వ తీరు

ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త

ప్రజలకు మట్టి ముంత ఇచ్చి ప్రజలనుండి వెండి చెంబు దొంగిలించి నట్లుంది కూటమి ప్రభుత్వ పాలన తీరని రాజ్యసభ మాజీసభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ద్వజమెత్తారు. ఆదివారం ప్రొద్దుటూరు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఇచ్చేది గోరంత, లాక్కునేది కొండంత అన్నారు. ఉచిత గ్యాస్ పథకం క్రింద ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నది ఏడాదికి రు 2,684 కోట్లు కాగా కరెంటు సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలనుంచి చెవులు పిండి లాక్కుంటున్నది అక్షరాలా రు 15, 485 కోట్ల రూపాయలన్నారు. నిరుద్యోగబృతి అతి గతీ లేదన్నారు. తల్లికి వందనం నిల్ తండ్రికి ఇంధనం ఫుల్ అన్నట్లు కూటమి ప్రభుత్వ పాలన ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఆడవాళ్ళకు, మగవాళ్ళకు, ఆఖరుకు హిజ్రాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యమని తులసి రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ పూల నజీర్ అహ్మద్, బ్రహ్మానందరెడ్డి, జిలాని భాషా, రషీద్, ఖాజా, అలీ, సుజీర్, షాహిద్ అమర్, ఉత్తన్న, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు సకాలంలో వేతనాలు ఇవ్వాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రతినెల 5లోపు వేతనాలు ఇవ్వాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరీ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు విస్మరించారన్నారు. అంగన్‌వాడీల చేత గొడ్డుచాకిరి చేయించుకునే ప్రభుత్వాలు వారికి ఇచ్చే వేతనాలు ఏ మాత్రం సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర వేతనాలు కూడా ప్రతినెల ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూరగాయలు, గ్యాస్ బిల్లులు కూడా చెల్లించనందున అంగన్‌వాడీలపై మరింత భారం పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే వేతనాలు, కూరగాయలు, గ్యాస్‌బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలో బహుమతులు



మైదుకూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కడప జిల్లా విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ, ఆత్మసంయమ యోగం పై పోటీల నిర్వహణ 6వ అధ్యాయంలోని 47 శ్లోకాల మీద పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జూనియర్ విభాగం(6,7తరగతులు)లో మ్యైదుకూరు కి చెందిన పందిటి సుహృదయరాయుడు తృతీయ బహుమతి, అలాగే సీనియర్ (8,9తరగతుల) విభాగంలో పందిటి చిన్మయి ద్వితీయబహుమతిని పొందారు. ఇద్దరిలో అక్కాతమ్ముళ్ళు గెలుచుకోవడం. అలాగే గత సంవత్సరంలో కూడా వీరు పాల్గొని గెలుపొందడంతో పలువురు అభినందించారు.

## డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



సన్మానిస్తున్న దృశ్యం

బిటి కళాశాల మాజీ ప్రొఫెసర్, కరస్పాండెంట్ మునిరత్నమయ్యకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సీనియర్ సిటిజన్ సభ్యులు ఆదివారం జిఆర్‌టి స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య అధ్యక్షులు మునిగోపాల్‌క్రిష్ణ అధ్యక్షతన ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. అన్యమయ్య జిల్లా కలెక్టర్ వినియోగదారుల ఫోరం డైరెక్టర్‌గా ప్రసాద్‌ను ఎంపిక చేసినందున ఆయనను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కరుణాకర్, ట్రెజరర్ ఇస్మాయిల్‌సాహెబ్, గౌరవ సలహదారులు ప్రొపెసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు జగన్‌మోహన్, ధనలక్ష్మి, సరస్వతి, రచయిత క్రిష్ణమూర్తి, ఆర్గనైజర్ క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## శాశ్వత డీలర్ల నియామకానికి దరఖాస్తులు

రాజంపేట, డిసెంబర్ 08, ప్రభాత వార్త

డివిజన్ పరిధిలోని 9 మండలాలలో 104 చౌక దుకాణాలకు శాశ్వత డీలర్లకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు రాజంపేట సబ్‌కలెక్టర్ వైకోమా నైదియాదేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాశ్విత డీలర్ల నినియమించేందుకు నూతన అభ్యర్థులు నుంచి దరాస్తులను కోరుటకు నోటిఫికేషన్ జారిచేసింది. దీనికిగాను 9మండలాలలోని ఖాలీల వివరాలు ప్రకటన ద్వార తెలియ జేయడం అయింది. చిట్వేలు మండలంలో 01, నందలూరు 11, ఒబులవారిపల్లి 15, పెనగలూరు 06, పుల్లంపేట 07, రాజంపేట 21,రైల్వేకోడూరు 16, సుండుపల్లి 13, వీరబల్లిలో 14 చౌకదుకాణాలకు శాశ్వత డీలర్లకొరకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. వీటికొరకు దరఖాస్తు చేసుకోదలిసిన వారికి 18 నిండి 40 సంవత్సరాలలోపు వయసు కలిగి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారంను తీసుకొని డిసెంబర్ 15 లోగా సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించవలెననీ ఆమె పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుమందికి గాయాలు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఆరుమంది గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె మండలంకు చెందిన గణేష్ (25), సోమశేఖర్ (26), చంద్రశేఖర్ (28), బెంగళూరుకు చెందిన హఫీజ్ (28), కర్నూలు జిల్లాకు చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి (29)లు బెంగళూరులో వుంటూ స్టాఫ్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. వీరందరూ శనివారం మదనపల్లె పట్టణశివారులోని ఓ కళ్యాణమండపంలో జరిగిన స్నేహితుడి వివాహానికి హాజరైయ్యారు. అనంతరం ఆదివారం తెల్లవారిఝామునా తిరిగి కారులో బెంగళూరుకు వెళ్లుతుండగా మదనపల్లె బైపాస్‌రోడ్డులో పామిడి నుంచి చెన్నైకు వెళ్లుతున్న బోలేరా పికప్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో వున్న 5 మందితో పాటు, బోలోరా వాహన డైవర్‌కు కూడా గాయపడ్డాడు. గాయపడిన వారిని మదనపల్లె ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి సంఘాల ఎన్నికలు

సుండుపల్లె, డిసెంబర్08, ప్రభాత వార్త :

ఈ నెల 14 వ తేదీన నీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జల వనరుల శాఖ ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పింఛా ప్రాజెక్ట్, కృష్ణారెడ్డి చెరువు, గూనేటి వాగు చెరువు, ఊట చెరువు, నారాయణరెడ్డి చెరువు లకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క రైతు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు వరి పంటలు వేసుకోవాలని తెలిపారు.

## కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నూతనంగా నియామకమైన వల్లిగట్ల రమణను ఆదివారం ఘనంగా కురబసంఘం నాయకులు సన్మానించారు. రాష్ట్ర కురబసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, మదనపల్లె నియోజకవర్గ టిడిపి నేత బెల్లే రెడ్డిప్రసాద్ ఆధ్వర్యంలో కురబ కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కురబలను గుర్తించడం జరిగిందన్నారు. కురబలకు అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తొందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు బిసిలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. టిడిపి బలోపేతానికి కూడా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కురబసంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

వాల్మీకిపురం, డిసెంబర్ 08 ప్రభాతవార్త:



స్థానిక సిఎస్ఐ చర్చ్ సభ్యులు ప్రభు చరణ్ నిరుపేదలకు దుప్పట్లు ఆదివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ క్రైస్తవులందరూ క్రిస్మస్ నెలలో తమ వంతుగా నిరుపేదలను ఆదుకోవాలని ఉద్దేశంతో చలి కాలంలో చలితో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు .ప్రతి ఒక్క క్రైస్తవుడు ప్రేమ, కరుణ, దయ, జాలి కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ నెలలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సిఐఎస్ఐ చర్చ్ సభ్యులు ప్రభుచరణ్ తెలిపారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, డిసెంబరు 8, ప్రభాతవార్త :



పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ రాజా కళా నిలయం చిన్నారులచే నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఓ పిల్లగా యంకటేషు, లడ్డు గాడి పెళ్లి, చెప్పవే చిరుగాలి... చల్లగా ఎదగిల్లి, చుట్టమల్లే చుట్టేస్తాంది.. తుంటరి చూపు... తదితర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి వారిని అభినందించారు. కార్యక్రమంలో శిల్పారామం ఏఓ సుధాకర్, నృత్య శిక్షకుడు రాజా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగినట్టు ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ పరీక్షను మదనపల్లె పట్టణంలోని జిల్లా ఉన్నతపాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల, హోప్‌మున్సిపల్ స్కూల్, వివేకానంద మున్సిపల్ స్కూల్‌లో నిర్వహించారు. మొత్తం 4 సెంటర్లలతో 931 మంది పరీక్ష రాయాల్సి వుండగా, 888 మంది హాజరైయ్యారు. 43 మంది గైర్హుజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

## ప్రచార ఆర్భాటాలు ఘనం ప్రయోజనం శూన్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల తీరు ప్రచార ఆర్భాటం ఘనం ప్రయోజనం శూన్యంలా ఉందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచపల్లి శివప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తో పాటు మిగతా మంత్రులు ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలో ఇంగ్లీష్ మీడియాన్ని ఎందుకు రద్దు చేశారో స్పష్టం చేయాలన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ తీరు ఇలాగే ఉంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమేనని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి గుర్రం లావణ్య వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ముందుంజులో ఉండాలి



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న దృశ్యం

కురబలకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

టిడిపి సభ్యత్వ నమోదులో తంబళ్ళపల్లె నియోజకవర్గం ముందుంజులో ఉండాలని మండల సీనియర్ నాయకులు కామకోటి ప్రసాద్‌రావు అన్నారు. ఆదివారం కురబలకోట మండలంలోని పూజారివారిపల్లెలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు చేసుకొన్నవారికి రెండేళ్ళ వరకు రూ.5లక్షల భీమా సౌకర్యం పొందవచ్చునని తెలిపారు. టిడిపి సభ్యత్వం వల్ల ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెట్టు గ్రామంలో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శివనారాయణ, మండల పార్టీ కన్వీనర్ వైజి.సురేంద్ర, ఉపసర్పంచ్ బొగ్గుభాస్కర్, మాజీ కన్వీనర్ జంగా రాఘవరెడ్డి, గడ్డం నరసింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామధేను జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ ప్రభాకర్

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణవాసి, కవి రచయిత పరిశోధకుడు డాక్టర్ ప్రభాకర్ రచనా రంగంలో విశ్వ గురు వరల్డ్ రికార్డ్ కామదేను జాతీయ పురస్కారం 2024 అవార్డును అందుకున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు లోని టూరిజం ప్లాజా నందు సీఈవో సత్యవోలు రాంబాబు, తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 35 రంగాలలో ఈ బహుమతుల ప్రదానం చేయరా ప్రభాకర్కు రచన రంగంలో ఈ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఏకైక సంగీత దర్శకురాలు శ్రీలేఖ, ఆయుర్వేద కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. ఈయనకు ఈ పురస్కారం అందడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు మిత్రులు తమ అభినందనలు తెలిపారు.

## నేడు పుల్లంపేటలో రెవెన్యూ సదస్సు

పుల్లంపేట: డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

పుల్లంపేట మండలంలో నేడు రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సు సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక సచివాలయంలో ఉంటుంది. రెవెన్యూ గ్రామానికి సంబంధించిన రైతులు వివిధ రకాల పనుల కోసం వచ్చే వారందరూ సమస్యల అర్జీలను ఇచ్చివారి సమస్యల పరిష్కరించుకోవాలని రెవెన్యూ అధికారులు కోరుతున్నారు.

## అమర్నాథ రెడ్డికి ఘన స్వాగతం

రైల్వే కోడూరు డిసెంబర్ 8 ప్రభాత వార్త:



రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి 22వ మహా పాదయాత్ర కార్యక్రమానికి రైల్వేకోడూరు మండలానికి చేరుకోగానే వైసిపికి చెందిన మాజీ అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ద్వజారెడ్డి మరియు పార్టీకి చెందిన ప్రముఖులు గజమాలతో అమర్నాథరెడ్డి బృందానికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని లోక కళ్యాణం కోసమే ఈ పాదయాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మాజీ జడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆర్వి రమణ, కవితా చెంగల్రెడ్డి, రామకృష్ణ, అన్వర్ భాష, ముజీబ్, వైయస్ కరిముల్లా తోపాటు చొప్పా రమణారెడ్డి, లు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

## విద్యార్థులు మానసిక బలవంతులై ఎదగాలి




పీలేరు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

విద్యార్థులు మానసిక బలవంతులై ఆత్మస్థైర్యంతో ఎదుగుతూ గ్యారంపల్లె రెసిడెన్షియల్ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని విద్యార్థుల సంఘం తరఫున పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్యారంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన విద్యార్థులు తల్లిదండ్రుల మెగా పేరెంట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన గారంపల్లి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్ర దేశ ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన పాఠశాలగా గుర్తింపబడిందని, ఈ బడిలో చదివి, జ్ఞానము, క్రమశిక్షణ,సంస్కారము, ఆత్మస్థైర్య, మేధా సంపత్తులు పెంపొంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరారని ఆయన తెలిపారు. దేశానికి గొప్ప గొప్ప వ్యక్తులను అందించిన గ్యారంపల్లి పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సంకల్పించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం మొదలవుతున్నప్పుడే విద్యార్థి దశలో వారిని ప్రోత్సహించి ముందుకు అడుగు వేసేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు భుజం తట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సునీల్ విద్యార్థులను ఉద్దేశించి ఉత్తేజ కరమైన ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాజీ ఉపాధ్యాయులు పురుషోత్తం రాజశేఖర్ వెంకటాచలంతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నాగ పిచ్చిరెడ్డి మృతి

పుల్లంపేట: డిసెంబర్ 8 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం కోనయ్యగారిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నాగ.పిచ్చిరెడ్డి మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి ఆదివారం రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు, అనంతయ్య గారిపల్లి కుమార్‌రెడ్డిని కలిసి పూలమాలలు వేసే నివాళులర్పించారు. నివాళులర్పించిన అనంతరం కొరముట్ల శ్రీనివాసులు, కుమార్ రెడ్డిలు పిచ్చిరెడ్డి కుటుంబానికి వ్యక్తం చేశారు. పిచ్చిరెడ్డి అన్న కుమారుడు అమెరికాలో ఉండడంతో ఆయన ఆదివారం రాత్రికి రానుండడంతో సోమవారం ఉదయం అంత్యక్రియలు పుల్లంపేట మండలం స్వగ్రామమైన కోనయ్యగారిపల్లిలో నిర్వహించడం జరుగుతుందని బంధువులు పేర్కొన్నారు. తోటి సర్పంచి మృతిపట్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు పిచ్చిరెడ్డి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

# ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు

కలికిరి, డిసెంబరు 8, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని చెరువుముందర కురవపల్లె, పాత హరిజనవాడ, మర్రికుంటపల్లె రోడ్డు గ్రామాల్లో ఆదివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరిల ఆధ్వర్యంలో గ్రామాల్లో కొత్త ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు వీధిలైట్లు మరమ్మతులకు గురయ్యాయి. సర్పంచ్ స్పందించి కొత్త ఎల్‌ఈడీ వేయడం జరిగింది. ఇటీవల ఎంపీడీవో కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో ఎక్కడా వీది లైట్ల సమస్య, మంచినీటి సమస్య తలెత్తకుండా సర్పంచులు, పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో ఆదివారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్, కార్యదర్శి గ్రామాల్లో కొత్త ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మానవత్వం, దాతృత్వానికి ప్రతీక రతన్ టాటా

రాజంపేట,డిసెంబర్ 08,ప్రభాత వార్త :



మానవత్వం, దాతృత్వానికి రతన్ టాటా ప్రతీక అని విబ ఎరిడేట్ పాఠశాల చైర్మెన్ డాక్టర్ బచు జయభాస్కర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం నందలూరులోని లైయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లె గ్రంధాలయానికి సక్సెస్ ప్రిన్సిపల్స్ ఆఫ్ రతన్ టాటా, అమ్మ డైరీలో కొన్ని పేజీల పుస్తకాలను గ్రంధాలయానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా జీవితను పలువురు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈయన పుస్తకాన్ని ఈ గ్రంధాలయంలో ఆవిష్కరించడం, ఉంచడం అన్నది తమకెంతో అదృష్టం అన్నారు. అనంతరం ఎస్ఐ మన్నెం రాంమోహన్ మాట్లాడుతూ అమ్మ డైరీలో కొన్ని పేజీలు పుస్తకం చాలా పాపులర్ అయి లక్షల కాపీలు అమ్ముడు పోవడం జరిగిందన్నారు. ఇప్పటి డిజిటల్ ట్రెండ్‌లో కూడా ఇంత పాపులర్ అయిన పుస్తకం ఇదే అన్నారు. ఈ రెండు పుస్తకాలను నేటి నుంచి నాగిరెడ్డిపల్లి గ్రంధాలయంలో పాఠకులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పాఠకులు వీటిని చదివి వినియోగించుకోవాలని ఎస్ఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కుర్ర మణి యాదవ్, మోడపోతుల రాము, కొత్తపల్లె రాజా చారి, జంగం శెట్టి హరి, తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ వైస్ ప్రిన్సిపాల్‌కు అవార్డు ప్రధానం

కురబలకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ పనిచేస్తున్న డాక్టర్ రామనాథన్‌కు ఎక్సలెన్స్ ఇన్ లీడర్‌షిప్ అవార్డు అందజేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఆర్ట్స్ మేనేజ్‌మెంటు మెడిక్ టెక్నాలజీ ఇంజనీరింగ్, సైన్స్‌పై రెండవ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ అవార్డు కార్యక్రమంలో ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. అకడమిక్స్‌లో డాక్టర్ సి.రామనాథన్ చేసిన కృషికి ఈ అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు. అవార్డు పొందిన డాక్టర్ సి.రామనాథన్‌ను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదెళ్ళ, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అధ్యాపకులు, అభినందనలు తెలియజేశారు.

